జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 18, ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# శభాష్ యాదన్న

## - సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు



చేవెళ్ల ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి): చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను “శభాష్ యాదన్న” అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చైర్‌పర్సన్లుగా ఎన్నిక కావడం పట్ల ఎమ్మెల్యే యాదయ్యను ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. మూడు మున్సిపాలిటీలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని



# తెలంగాణ అభివృద్ధిలో
# కేసీఆర్ చిరస్మరణీయులు

**-శంషాబాద్ మాజీ ఎంపిపి జయమ్మ శ్రీనివాస్**

**శంషాబాద్ మండలం పెద్ద తుప్పర లోని సదన్ వృద్ధాశ్రమంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**

**వృద్ధులకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం**

**వృద్ధాశ్రమానికి 20,000 ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎంపిపి జయమ్మ శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ రావు, వార్డు సభ్యులు నరేష్**

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) తెలంగాణ అభివృద్ధిలో కేసీఆర్ చిరస్మరణీయులు అని శంషాబాద్ మండలం మాజీ ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామంలోని సదన్ వృద్ధాశ్రమంలో వృద్ధుల కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధాశ్రమానికి తన వంతు సహాయంగా ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ 10వేలు, మండల పార్టీ అధ్యక్షుడు 5,000 వార్డు సభ్యులు, నరేష్ 5,000 విరాళంగా ఆశ్రమానికి ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని

వివరాలు8లో..

# అన్న ప్రసాద వితరణ సేవ...దైవ సేవతో సమానం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ
- భక్తులకు సేవ చేయడం ఆనందం
- సామాజిక సేవకుడు అత్తెలి జగన్నాథ్ రెడ్డి



చేవెళ్ల ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పుష్కరిణి ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని సామాజిక సేవకుడు అత్తెలి జగన్నాథ్ రెడ్డి భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. కార్యక్రమాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి

## వైభవంగా వెంకన్నస్వామి
# ధీపోత్సవం

- కనుల పండుగగా బాలాజీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఊరేగింపు
- భారీగా తరలివచ్చిన భక్తులు



# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి





# 101 కిలోల గంజాయి స్వాధీనం ఇద్దరి అరెస్టు

- శేరిలింగంపల్లి డిసిపి సిహెచ్ శ్రీనివాస్

వివరాలు6లో..

# అన్న ప్రసాద వితరణ సేవ...దైవ సేవతో సమానం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
- మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ
- భక్తులకు సేవ చేయడం ఆనందం
- సామాజిక సేవకుడు అత్తెలి జగన్నాథ్ రెడ్డి





**చేవెళ్ల ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం పుష్కరిణి ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని సామాజిక సేవకుడు అత్తెలి జగన్నాథ్ రెడ్డి భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించారు. కార్యక్రమాన్ని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మున్సిపల్ చైర్మన్ దేవర సమతా వెంకట్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు బండారి ఆగిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు తదితర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం దైవ సేవతో సమానమని పేర్కొన్నారు. భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. భారతీయ సంస్కృతిలో అన్నాన్ని పరబ్రహ్మ స్వరూపంగా భావిస్తారని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన సామాజిక సేవకుడు అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి సేవలను ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు అభినందించారు. అనంతరం జగన్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ పాల్గొని భక్తులకు అన్నం వడ్డించారు. దైవ సన్నిధిలో భక్తుల కోసం సేవా కార్యక్రమాలు చేస్తున్న అత్తెలి జగన్నాథ్ రెడ్డి అభినందించారు. జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తులకు సేవ చేయడం దైవ అనుగ్రహంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా అన్నప్రసాద వితరణ కొనసాగిస్తామని చెప్పారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, పోలీస్ అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ విజయం మహాశివరాత్రి కానుక

- సీఎం రేవంత్ ప్రజాపాలనపై ఓటర్ల విశ్వాసం
- తుడిచిపెట్టుకుపోయిన బీజేపీ - విశ్వాసం కోల్పోయిన బిఆర్ఎస్
- హస్తం అప్రహతీత విజయంపై కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి హర్షం చైర్మన్లకు అభినందనలు



**మహేశ్వరం,ఫిబ్రవరి 17, (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే పట్టణ ఓటర్లు ప్రజాపాలనకు పట్టం కట్టేలా చేశాయని రాష్ట్ర కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అడ్రస్ గల్లంతు అయిందని బీఆర్ఎస్ ప్రజల విశ్వాసం కోల్పోయిందని కె ఎల్ ఆర్ ఎద్దేవా చేశారు. 105 మున్సిపాలిటీల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయితే 84 పురపాలకల్లో హస్తం హవా... అప్రహతీత విజయం సాధించిందన్నారు లక్ష్మారెడ్డి. బి ఆర్ ఎస్ 17, బీజేపీ 1 స్థానంలో గెలిచి.. తెలంగాణ ఓటర్ల విశ్వాసం కోల్పోతే కాంగ్రెస్ 84 పురపాలకల్లో గెలిచి సీఎం రేవంత్ రెడ్డి గారి పాలనపై ప్రజల విశ్వాసం, నమ్మకం మరింత పెంచిందని కిచ్చెన్న చెప్పారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్, చేవెళ్ల మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ విజయంపై కె ఎల్ ఆర్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ పురపాలకాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం కె ఎల్ ఆర్ విస్తృత ప్రచారం చేసింది తెలిసిందే.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

## పేదలకు చీరల పంపిణీ -- కేక్ కట్ చేసి సంబరాలు





**బోయిన్‌పల్లి,ఫిబ్రవరి 17.(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ నివాసంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టి సేవా కార్యక్రమాలతో జన్మదినాన్ని జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 1000 మంది పేద మహిళలకు చీరలను పంపిణీ చేసి సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ముద్ద నరసింహ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ ఇర్ఫాన్, కర్రె జంగయ్య, డివిజన్ సెక్రటరీ మేకల హరినాథ్, మహిళా అధ్యక్షురాలు లలిత, బీసీ సెల్ అధ్యక్షుడు మట్టి శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్ర యాదగిరి,సత్యనారాయణ, పిట్ల రాజు, ఉదయరాణి, సంతోషి, సునంద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

### బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అధ్యక్షులు తోట మహేష్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ సాధకుడు,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా చైతన్యపురి డివిజన్లలో బిఆర్ఎస్ నాయకులు అధ్యక్షులు తోట మహేష్ ఆధ్వర్యంలో బాబు కాంప్లెక్స్ దగ్గర కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రకాష్, విశ్వప్రేమ్, లక్ష్మీ నారాయణ, అంజయ్య, సుధాకర్,సంతోష్ యాదవ్, చిన్నారి, పవన్, జలంధర్, నరేష్,సాయి తదితరులు పాల్గొనడం జరిగింది.



# సిరిపురం యాదయ్య తెలంగాణ చరిత్రలో ధ్రువతారగా నిలిచి ఉంటారు

- సిరిపురం యాదయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన
- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, ఫిబ్రవరి 17,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పరిధిలోని పెద్దపులి నాగారం గ్రామంలో అమరుడు సిరిపురం యాదయ్య 35 వ జయంతి సందర్భంగా సిరిపురం యాదయ్య విగ్రహాన్ని డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో యువకిషోరం సిరిపురం యాదయ్య త్యాగం మరువలేనిదన్నారు. సమస్త తెలంగాణ ప్రజల మనస్సులలో యాదయ్య ఎప్పటికి నిలిచి పోయారన్నారు. ఈ కార్యక్రమంలో అమరుడు యాదయ్య గారి కుటుంబ సభ్యులు, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుడు సిరిపురం యాదయ్య చిత్రపటానికి నివాళులర్పించిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్



**మహేశ్వరం, ఫిబ్రవరి 17,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరుడు సిరిపురం యాదయ్య గారి 37వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంగారుగళ్ల లాజర్. మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ అబ్దుల్ జావిద్. ఆల్లె బిక్షపతి. మహేశ్వరం గ్రామపంచాయతీ సభ్యులు ఒత్తుల శాలిని సన్నీ కుమార్. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్లు పేయ్యల దేవేందర్. ఏపూరి సాయిలు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడు గద గూటి హరికృష్ణ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మండల్ చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్. మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. కాంగ్రెస్ పార్టీ నాయకులు పుట్లగారి చందు. పేయ్యాల కృష్ణ. కాకి మల్లేష్ ముదిరాజ్. పీనమోని శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

## కర్మన్ ఘాట్ లోని హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్న టిపిసిసి మధుయాష్కీ కుటుంబ సభ్యులు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కుటుంబ సమేతంగా కర్మన్ ఘాట్ లోని హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ ఈవో లావణ్య చైర్మన్ సత్యనారాయణ రెడ్డి , ధర్మకర్తలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి.. వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ తరపున ఈవో, చైర్మన్, ధర్మకర్తలు, మధుయాష్కి కుటుంబ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి , చెన్నగోని రవీందర్ గౌడ్, ఆలయ కమిటీ ధర్మకర్తలు దుర్గారెడ్డి, కంచర్ల కవిత, ఎనుముల రవీందర్ రెడ్డి , నరేష్ గుప్తా తోకటి కిరణ్ , దిండు ప్రవీణ్ గౌడ్ బండి శ్రీనివాస్ విష్ణువర్ధన్ రెడ్డి , శ్రీనివాస్ , పూల నాగరాజు , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ మెగావత్ గణేష్ నాయక్ నాయకులు దేరంగుల కృష్ణ , గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , రేణు గౌడ్ గోపాల్ ముదిరాజ్ , శ్రీనాథ్ సతీష్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ బోయిన్ పల్లి లో సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు ఘనంగ





**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి బంజారా సంఘం (నాయక్) ఆధ్వర్యంలో హెచ్ఏఎల్ పార్క్ మెయిన్ రోడ్‌లో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా సమాజ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బోయిన్ పల్లి మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొని సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి మార్గదర్శకుడిగా, ఆధ్యాత్మిక గురువుగా చేసిన సేవలను స్మరించుకున్నారు. సమాజ ఐక్యతతో ముందుకు సాగుతూ యువత విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నాగర్ కర్నూల్ అధ్యక్షులు బాలు, కూకట్ పల్లి మండల అధ్యక్షులు రత్లావత్ గోపి నాయక్, బాలనగర్ మండల అధ్యక్షులు రత్లావత్ వెంకటేష్ ప్రసాద్, ఎం. వెంకటేష్, వి. రాజు నాయక్ తదితర బంజారా కమిటీ సభ్యులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి అన్నదానం చేసిన మున్సిపల్ చైర్మన్ జాం రవి



**శామీర్ పేట్, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్ అని మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవి అన్నారు. మంగళవారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీ జగన్ గూడ లోని అనాధ ఆశ్రమంలో జననేత కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు బిఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఆశ్రమంలోని అనాధలకు అన్నదానం నిర్వహించారు. అనంతరం మున్సిపాలిటీ ప్రజల తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ అభివృద్ధికి కేసిఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఉద్యమం నుండి పరిపాలన వరకు రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణను దేశంలో ప్రత్యేక స్థానంలో నిలిపారన్నారు. ప్రజల ఆశయాలను నెరవేర్చిన దూరదృష్టి నాయకుడిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో భోజనశాల ప్రారంభం

### డ్యూపాంట్ సంస్థ -- సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా సహకారం



**బోయినపల్లి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** బోయినపల్లి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో డ్యూపాంట్ సంస్థ, సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా స్వచ్ఛంద సంస్థల సహకారంతో నూతన భోజనశాలను ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో మధ్యాహ్న భోజనం అందించేందుకు ఈ భోజనశాలను ఆధునిక సౌకర్యాలతో నిర్మించారు. భోజనశాలలో వివిధ రకాల చిత్రాలను ఆకర్షణీయంగా చిత్రించి అందంగా తీర్చిదిద్దారు. ఈ భోజనశాలను డ్యూపాంట్ సంస్థ ప్రతినిధులు సంతోష్ సింగ్, అన్వి నందకిషోర్‌లు సంయుక్తంగా ప్రారంభించారు. కార్యక్రమం అనంతరం వారు విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువులో రాణించాలని, ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటే అనారోగ్యాన్ని దూరం చేసుకోవచ్చని సూచించారు. గతంలో ఇదే పాఠశాలలో డ్యూపాంట్ సంస్థ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ మరియు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టినట్లు గుర్తు చేశారు. భవిష్యత్తులో మరిన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడానికి డ్యూపాంట్ సంస్థ కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులకు వాలంటీర్ల ద్వారా రంగులు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియమ్మ, సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ శంకర్ లాల్ బాత్రా, డ్యూపాంట్ సంస్థ ప్రతినిధులు అశ్విని కులకర్ణి, ప్రకాష్ రవి, సందీప్ దాస్, తాతన్య, శ్రీకాంత్ మరియు

## ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**మేడ్చల్, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** రాష్ట్రం కోసం నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను, 62 ఏళ్ల కలను సాకారం చేయడమే కాకుండా, తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ జాతిపితగా ప్రజల హృదయాల్లో కేసీఆర్ చెరగని స్థానాన్ని సంపాదించుకున్నారని బి ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ కొనియాడారు. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా బి ఆర్ టి యు ఆధ్వర్యంలో మేడ్చల్ చెక్ పోస్ట్ లోని ఇండస్ట్రియల్లో మంగళవారం కేసీఆర్ జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా సంబు ప్రభాకర్ మాట్లాడుతూ రెండు సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చారని తెలిపారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తూ మౌలిక సదుపాయాల కల్పన, అద్భుతమైన సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని కొనియాడారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్లలో తెలంగాణ అద్భుతమైన ప్రగతిని సాధించింది. నిజం నిప్పులాంటిది, అబద్ధాలతో కప్పిపుచ్చాలని చూస్తే దాగదు. కేసీఆర్ సాధించిన ప్రగతి కేంద్రం ప్రకటించిన ఆర్థిక సర్వే నివేదికలతోనే స్పష్టమైంది. ఇప్పటికే కాగ్ రిపోర్ట్, నీతి ఆయోగ్‌తో పాటు అంతర్జాతీయ సంస్థలు కూడా తెలంగాణ అభివృద్ధిని గుర్తించాయి. కేసీఆర్ పాలనపై దుష్ప్రచారం చేసే రాజకీయ నేతలు ఇప్పటికైనా తమ వైఖరి మార్చుకోవాలి" అని వారు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల కలలు సాకారం కావాలంటే రాబోయే రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని వారు ఆకాంక్షించారు. భగవంతుడి ఆశీర్వాదంతో ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో రాణి ఇంజన్ వాల్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ నరసింహ చారి, షీలా ఫోమ్ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ సిరాజుద్దీన్ , పెయింటర్స్ అసోసియేషన్ మేడ్చల్ బి ఆర్ టి యు అధ్యక్షులు సుధాకర్, డబిల్పూర్ బి ఆర్ టి యు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ వినోద్ కుమార్, గోపాల్, వెంకటేశ్వరరావు, సుదర్శన్, భీమునాయుడు, నరేష్, స్మరన్ కుమార్, జయ జ్యోతి లంక, ఎర్రయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

### - జక్కిడి రఘువీర్ రెడ్డి
### - మాజీ కార్పొరేటర్ కొప్పుల విట్టల్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకలు జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు కంటి వెలుగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఆదర్శ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనానికి ఎయిర్ కండిషన్ కూలర్ అందజేయడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి మాట్లాడుతూఅనాథ విద్యార్థి గృహంలో ఉంటూ ఉన్నత చదువులు అభ్యసిస్తున్న అనాథ విద్యార్థులకు జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరఫున ఫీజులను స్పాన్సర్ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం వైద్య విద్యకు అభ్యసిస్తున్న ఒక అనాథ విద్యార్థికి రూ2లక్షల 40 వేల రూపాయలు ఫీజును చెల్లిస్తున్నట్టు ఈ సందర్భంగా తెలియజేశారుగాంధీజీ చూపిన అహింసా మార్గంలో 14 ఏళ్ల పాటు మహోద్యమాన్ని నడిపి దేశంలోని అన్ని పార్టీలను మెప్పించి,ఒప్పించి చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. ప్రజల చిరకాల కోరికను నెరవేర్చడమే కాక తొలి ముఖ్యమంత్రిగా సుపరిపాలన అందించి తెలంగాణను అన్ని రంగాలలో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దిన దార్శనికులు కేసీఆర్ అని జక్కిడి రఘువీర్ రెడ్డి అన్నారు. మిషన్ కాకతీయ పథకాన్ని చేపట్టి చెరువులు,కుంటలను పునరుద్ధరించి భూగర్భ జలాల మట్టాలను పెంచారని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మింపజేసి తెలంగాణను ఆకుపచ్చగా, సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన మహానేత కేసీఆర్ అని భగీరథ ద్వారా ప్రజలందరికి పరిశుభ్రమైన తాగునీరందించారని, రైతుబంధు,రైతుబీమా పథకాలను అందించిన మహానీయుడు కెసిఆర్ అని కొనియాడారు భగవంతుడు వారిని నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విటల్ రెడ్డి అధ్యక్షుడు జెక్కిడి మల్లారెడ్డి మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీష్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి వెంకన్న ఆదర్శ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ అసోసియేషన్ కార్యవర్గం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు





# ఘనంగా తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు

**దీర్ఘాయుష్షుతో వర్ధిల్లాలంటూ చెన్నగౌని శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో మృత్యుంజయ హోమం**

**కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం**

**శివయ్యకు 101 కొబ్బరికాయలతో మొక్కుబడి**



అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శిల్పి,ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక,తెలంగాణ కోసం అహర్నిశలు పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అని హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగౌని శ్రీధర్ గౌడ్,గోరిగే ప్రదీప్ కురుమ అన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ విలేజ్ శివాలయం నందు ఆలయ అర్చకుల వేదమంత్రాల సాక్షిగా మృత్యుంజయ హోమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో 101 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రైతులకు,పేదలకు,గిరిజనలకు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప మహానేతగా ప్రజల గుండెల్లో చెదరని ముద్ర వేసుకున్నారన్నారు. పుట్టిన బిడ్డ నుండి వృద్ధాప్య దశ వం-కు ప్రతి పేద బిడ్డను కడుపులో పెట్టుకొని కాపాడుకున్న కుటుంభ పెద్దన్న పాత్రను పోషించాడన్నారు. బీడు భూముల్లో సీరులు పండింపజేసేలా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించి కోటి ఎకరాలకు సాగునీరు అందించిన రైతుబిడ్డగా కీర్తించబడ్డారన్నారు. అధికారం పోయినా,కొందరు దొంగలు గులాబీ జెండాతో గెలిచి వెన్నుపోటు పొడిచి మోసం చేసి వెళ్లినా,అధికార పార్టీ నాయకులు ఎన్ని రకాలుగా వేధింపులకు గురిచేస్తూ,వ్యక్తిగతంగా దూషించినా తెలంగాణే ఆశగా,శ్వాసగా బతుకుతున్న రాష్ట్ర ప్రజల గుండె ధైర్యం,ఆయన అని కొనియాడారు. కెసిఆర్ పై ఎవరెన్ని ఆరోపణలు చేసిన ఎన్ని నిందలు వేసిన నిప్పుకు చెదలు పట్టదన్నారు. నేలకు విసిరిన బంతి రెట్టింపు వేగంతో పైకి లేచినట్లుగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కేసిఆర్ ముఖ్యమంత్రి పీఠం అధిష్టించడం ఖాయమని, ఆయనకు ఆ భగవంతుడు దీర్ఘాయుష్షు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుమన్నారు. అనంతరం తెలంగాణ జాతిపిత కెసిఆర్ చిత్రపటానికి పార్టీ శ్రేణులతో కలిసి చెన్నగౌని శ్రీధర్ గౌడ్ క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,ఉమ్మడి డివిజన్ల సీనియర్ నాయకులు,ఉద్యమకారులు,పార్టీ అభిమానులు,మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సొంతింటి కళ ను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-లేమూరు గ్రామంలో లక్ష్మి జగన్ ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన**

**- మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రెడ్డి**

**మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్**

**ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు మూల ఇంద్ర రెడ్డి**

**మహేశ్వరం, ఫిబ్రవరి 17,(ప్రజా జ్యోతి)** పేద ప్రజలకు సొంతింటి కళ ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేస్తుందని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రెడ్డి,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్,ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు మూల ఇంద్ర రెడ్డి అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఆరు గ్యారెంటీలు ప్రకటించింది. ఈ గ్యారంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగాంగా తెలంగాణ వ్యాప్తంగా సొంత స్థలం ఉన్న వారి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇస్తుంది ఈ పథకం లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు లేమూర్ గ్రామ లో మంచాల లక్ష్మి జగన్ గారి గృహప్రవేశం కార్యక్రమం రిబ్బన్ కట్ చేసి మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రెడ్డి మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు మూల ఇంద్ర రెడ్డి, మంచాల భాస్కర్, గుల్వి దేవేందర్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు



ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరమ్మ ఇల్లు" పథకం కింద 400-600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు. 2026 చివరి నాటికి మొదటి దశలో 4.5 లక్షల ఇళ్లను పూర్తి చేసే లక్ష్యంతో, రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం, ఉచిత ఇసుకను ప్రభుత్వం అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మొత్తం 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు తెలియజేయడం జరిగింది. ఈ పథకం కింద రూ. 22,500 కోట్ల వ్యయంతో పేదలకు గృహ సౌకర్యం కల్పించే లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు దప్పు పోచయ్య, చిన్నగాళ్ల రాజభూషణం,యాచారం జంగయ్య,చింతకింది కృష్ణ, మంచాల రాములు,జంగిలి బన్నీ, మంచాల దర్శన్, మోహన్ వెంకటయ్య గంగరి శ్రీను యాదయ్య ఇంకా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**- కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పట్లోళ్ల కార్తిక్ రెడ్డి**

**- ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన బిఆర్ఎస్ శ్రేణులు**

**చేవెళ్ల ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించి ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు కేసీఆర్ అని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల కార్తిక్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఇంచార్జ్ దేశమోల ఆంజనేయులు ఆధ్వర్యంలో జననేత కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకలకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల కార్తిక్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం చేవెళ్ల నియోజకవర్గం ప్రజల తరఫున పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ అభివృద్ధికి కేసిఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఉద్యమం నుండి పరిపాలన వరకు రాష్ట్ర అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణను దేశంలో ప్రత్యేక స్థానంలో నిలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చిన దూరదృష్టి నాయకుడిగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన ఎమ్మెల్యే కాలే యాదయ్య మాజీ ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి పదేళ్లు అధికారం అనుభవించి అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేసి బిఆర్ఎస్ నేతలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. వాళ్లు చేరింది అభివృద్ధి కోసం కాదని



అధికారం కోసమేనని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ పార్టీ దీటైన సమాధానం చెబుతుందని బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని రేపు జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

**బహుమతులు అందజేసిన జర్నలిస్ట్ కొండ్రు శివ**

**యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి**

**ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొండ్రు శంకర్, చెక్క రమేష్**



**యాచారం, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** క్రీడాకారుల క్రీడా సందడి నడుమ యువకులు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనగా క్రీడలు యువతకు ఉల్లాసాన్ని, వీక్షకులకు ఆనందం కలిగించాయి. శివరాత్రి సందర్భంగా చింతపట్లలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ పోటీల్లో 8 జట్లు జట్లు పాల్గొనగా ఫైనల్లో మస్కు రమేష్ మస్కు దేవేందర్ జట్లు తలపడ్డాయి. మొదటి విజేతగా మస్కు రమేష్ జట్టు, రన్నర్ గా దేవేందర్ జట్టు గెలిచాయి. మొదటి, ద్వితీయ బహుమతికి జర్నలిస్టు కొండ్రు శివ 5 వేలు ఆర్థిక సాయం అందించారు. సర్పంచ్ తొట్ట రమేష్ మొదటి విజేతకు 3 వేలు, షీల్డ్ అందజేయగా జర్నలిస్ట్ కొండ్రు శివ ద్వితీయ బహుమతి 2 వేలు, షీల్డ్ అందించారు. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండ్రు శంకర్, చెక్క రమేష్ మాట్లాడారు. అనంతరం వారు మాట్లాడారు. క్రీడలతో క్రమశిక్షణ నాయకత్వం అలవడుతాయని యువత మధ్య స్నేహపూర్వక సంబంధాలు పెంపొందుతాయన్నారు. ప్రధానంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండ్రు శంకర్, చెక్క రమేష్ మాట్లాడారు. ఆటల పోటీలలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, పలువురు క్రీడాకారులతోపాటు యువత తదితరులు పాల్గొన్నారు.

# నక్కలపల్లి గ్రామంలో గ్రామసభ సర్పంచ్ మంగళారం యాదయ్య ఆధ్వర్యంలో అభివృద్ధి అంశాలపై చర్చ





**మొయినాబాద్ : ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** నక్కలపల్లి గ్రామంలో గ్రామసభను సర్పంచ్ మంగళారం యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల మెరుగుదలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. సమావేశంలో ఉప సర్పంచ్ నిరంజన్ గౌడ్, వార్డు సభ్యులు స్వాతి, అశ్విని, స్రవంతి, తేజశ్రీ, రవీందర్, జీవన్ కుమార్ పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి యాదగిరి, జీపీఓ గణేష్, ఏఈఓ కుమార్, లైన్ మెన్ మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగ, అంగన్వాడీ టీచర్ కాంతమ్మ, ఆశ వర్కర్ యాదమ్మ, వీబీకే శిరీష, వీఆర్ఏ వెంకటయ్య తదితరులు హాజరై తమ శాఖలకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. గ్రామంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, రహదారుల మరమ్మత్తులు, పాఠశాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. యువకులు, మహిళలు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది సైతం చురుకుగా పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సర్పంచ్ మంగళారం యాదయ్య పిలుపునిచ్చారు. ప్రజల సూచనల మేరకు ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. సమావేశం ప్రశాంతంగా ముగిసింది,

## ఎర్రవల్లిలో కేసీఆర్ గారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** ఈ రోజు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో మరియు అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించడంలో కేసీఆర్ గారి పాత్ర అపారమని కొనియాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా ప్రజల ఆశయాలను సాకారం చేస్తూ అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసి రాష్ట్రాన్ని దేశంలోనే ప్రత్యేక స్థానంలో నిలిపారని పేర్కొన్నారు. కేసీఆర్ గారు ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో ఉండాలని, రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ స్నేహపూర్వక, ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

## నాలాల శుద్ధి పనుల పర్యవేక్షణలో డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి




**ఘట్‌కేసర్ /నాగారం, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానుసారం ఏర్పాటైన మల్కాజ్‌గిరి నగరపాలక సంస్థ ఉప్పల్ జోన్ పరిధిలోని ఘట్‌కేసర్ సర్కిల్--6 (నాగారం) లో నాలాల శుద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. డివిజన్--5 (ఘట్‌కేసర్), డివిజన్--6 (ఏదులాబాద్), డివిజన్--7 (పోచారం), డివిజన్--8 ప్రాంతాల్లో వర్షాకాలంలో వరద ముప్పు ఉన్న ప్రాంతాల్లో నాలాలలో పేరుకుపోయిన పూడిక, పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమాలను సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి ఈరోజు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నాలాల్లోని పూడికను పూర్తిగా తొలగించి వర్షపు నీరు ఎటువంటి అడ్డంకులు లేకుండా సజావుగా ప్రవహించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. వర్షాకాలంలో చేయవలసిన పనులు ఎండాకాలంలో నిర్వహించడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తూ, రాబోయే వేసవికాలంలో ప్రజలకు అవసరమైన ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి, డి.ఇ.ఇ నరేష్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్ పల్లి లో అమావాస్య అన్నప్రసాదం ఘనంగా నిర్వహణ



**బోయిన్ పల్లి ఫిబ్రవరి 17. (ప్రజా జ్యోతి):** ఆర్యవైశ్య సంఘం బోయిన్ పల్లి ఆధ్వర్యంలో అస్మత్‌పేట్ అంబేద్కర్ చౌరస్తాలో అమావాస్య సందర్భంగా అన్నప్రసాదం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్ పల్లి మాజీ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై అన్నప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన తనయుడు యువ నాయకుడు ముద్దం మల్లికార్జున్ యాదవ్ కూడా పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆర్యవైశ్య సంఘం బోయిన్ పల్లి కమిటీ సభ్యులు బాలేశం, రాము, వీరేశం, రమణ, శివకుమార్, రామచంద్రం, వీరేశం, విజయ్ కుమార్, శ్రీనివాస్, వెంకటేశం, శ్యామ్, ఈశ్వరయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకన్న స్వామి ధోపోత్సవం

**-కనుల పండుగగా బాలాజీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఊరేగింపు**
**-భారీగా తరలివచ్చిన భక్తులు**





**చేవెళ్ల ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):** శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి దోపోత్సవం కన్నుల పండువగా జరిగింది. మహాశివరాత్రి సందర్భంగా సోమవారం రాత్రి 9 గంటల నుంచి మంగళ వారం తెల్లవారుజాము వరకు చేవెళ్ల మండల కేంద్రంలో లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి దోపోత్సవాన్ని నిర్వహించారు. దోపోత్సవాన్ని దేవాలయ ప్రాంగణం నుంచి స్వామి వారి పుష్కరిణి వరకు ఊరేగింపుగా డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలివేలు మంగమ్మను సైతం పుష్కరిణి వరకు తీసుకొచ్చారు. అనంతరం చెంచు వారి ఆటపాటల మధ్య స్వామి ఆభరణాలు దోచుకున్నారు. దోపోత్సవాన్ని తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య కూడా దోపోత్సవాన్ని తిలకించి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. దోపోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా సీఐ భూపాల్ శ్రీధర్, డిఐ ఉపేందర్ నేతృత్వంలో, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటుచేశారు. అంతకుముందు పుష్కరిని వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

**అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు**



మంగళవారం మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మాజీ ఎంపీపీ మంగలి బాల్ రాజ్, 18 వ వార్డు కౌన్సిలర్ మంగలి కళ్యాణి యాదగిరి ఆధ్వర్యంలో జాతరకు వచ్చే భక్తుల కోసం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి పిఎసిఎస్ మాజీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతరకు విచ్చేసే భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసిన దాతలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నరేందర్, ఆలయ అర్చకులు, దేవుని వామనా చార్యులు, కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్, అత్తిలి,మనీషా అనంతరెడ్డి,గ్రామ పెద్దలు, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు పాల్గొన్నారు..

# క్రీడలు విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయి

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**
**రాజేంద్రనగర్ లో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం**
**-గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17. (ప్రజా జ్యోతి)** క్రీడలు విద్యార్థులలో మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం రాజేంద్రనగర్ మరియు రంగారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక క్రీడల బహుమతుల



ప్రధానోత్సవం 2025-26 కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృత కార్యక్రమాలను తిలకించారు. అనంతరం వివిధ క్రీడల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రీడల వల్ల విద్యార్థుల్లో జట్టుకట్టే తత్వం, నాయకత్వ లక్షణాలు మరియు ఓటమిని స్వీకరించే ధైర్యం అలవడతాయని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ఎంఎ సంస్థ విద్యా ప్రమాణాలను పెంచడంతో పాటు ఇలాంటి క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యాల సంఘం ప్రతినిధులు, పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్ లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసిన మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి**

**షాబాద్ ఫిబ్రవరి 17( ప్రజాజ్యోతి )** బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి ఆయన నివాసంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు



# దేశంలోనే తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిన నాయకుడు కేసీఆర్

**-రాజేంద్రనగర్ నియోజకవర్గం**
**బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి**
**శంషాబాద్ లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో**
**ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు**
**వికలాంగులకు ఎలక్ట్రానిక్ సైకిల్ పంపిణీ చేసిన కార్తీక్ రెడ్డి**
**శంషాబాద్ బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం**





**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** దేశంలోనే తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిన నాయకుడు కేసీఆర్ అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్,రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మాజీ సభ్యులు కొలన్ ప్రదీప్ రెడ్డి, సీనియర్ నాయకులు కొనమొల శ్రీనివాస్ ఆద్వర్యంలో కేసీఆర్ జన్మదినం సందర్భంగా శంషాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి కార్తీక్ రెడ్డి పాల్గొని దివ్యాంగులకు ఎలక్ట్రానిక్ సైకిల్ ను పంపిణీ చేసి, కేక్ కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శంషాబాద్ బస్టాండ్ వద్ద కొనమొల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చడంతో పాటు దశాబ్ద కాలం పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్ది, దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన మహనీయుడు, గొప్ప పరిపాలకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. రైతుబంధు, రైతు బీమా, కళ్యాణలక్ష్మి, హరితహారం, కేసిఆర్ కిట్లు, ఆసరా పింఛన్లు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజలకు అండగా ఉన్నారని అన్నారు. అధికారం కోల్పోయి రెండేళ్లు గడిచిన నేటికీ కేసీఆర్ ని తలచుకుంటున్నారని, ఆయన పాలన తీరును మర్చిపోలేకపోతున్నారని చెప్పారు. దేవుడి ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో ఆయన నిండు నూరేళ్లు బ్రతికి తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మాజీ సభ్యులు కొలన్ ప్రదీప్ రెడ్డి,మంచర్ల శ్రీనివాస్,బుచ్చి రెడ్డి,రాజేందర్,మోహన్ రావు,జయసింహ,దీప మల్లేష్,పరందాములు,బుర్కుంట సతీష్,ఆశోక్,హన్మంతు, మురళి గౌడ్,సాగర్, విజయ్, సుదర్శన్ గౌడ్,గుంటి చరణ్,విరా చారి, వెంకట్ రెడ్డి, విజయ్ గౌడ్, శంకర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 101 కిలోల గంజాయి స్వాధీనం ఇద్దరి అరెస్టు

**-శేరిలింగంపల్లి డిసిపి సిహెచ్ శ్రీనివాస్**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని కొల్లూరులో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకున్నామని శేరిలింగంపల్లి డిసిపి సిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. అక్రమంగా గంజాయిని నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను కొల్లూరు పోలీసులు, మాదాపూర్ ఎస్ఓటీ సిబ్బంది సంయుక్తంగా అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బస్వ జగన్నాథం (37), పల్లపు లక్ష్మీనారాయణ (52) అనే వ్యక్తులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో గంజాయి వ్యాపారానికి అలవాటు పడ్డారన్నారు. ఒడిశాకు చెందిన రాజు అనే వ్యక్తి నుంచి సుమారు 101.7 కిలోల గంజాయిని తెప్పించి, తెల్లాపూర్ పరిధిలోని శిల్పా వెంచర్ సమీపంలో కార్మికుల క్యాంపుల వద్ద విక్రయించేందుకు నిల్వ చేశారని పేర్కొన్నారు. ఖచ్చితమైన సమాచారం అందుకున్న పోలీసులు మెరుపు దాడి నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ. 25.72 లక్షల విలువైన గంజాయితో పాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఒడిశాకు చెందిన ప్రధాన నిందితుడు రాజు ప్రస్తుతం పరారీలో ఉన్నాడని,అతని కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని డీసీపీ పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన కొల్లూరు సీఐ గణేష్ పటేల్,ఎస్ఓటీ బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించి, రివార్డులు అందజేస్తామని ప్రకటించారు. గంజాయి లేదా మాదకద్రవ్యాల సరఫరాపై సమాచారం ఉంటే డయల్ 100 లేదా సైబరాబాద్ ఎన్‌డీపీఎస్ సెల్ వాట్సాప్ నంబర్ 9490617444కు ఫిర్యాదు చేయాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలంటూ ఆందోళన



**తలకొండపల్లి ఫిబ్రవరి17 (ప్రజాజ్యోతి):** బిఆర్ఎస్ నాయకులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మంగళవారం డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో రహదారిపై బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు బైఠాయించి రాస్తారోక ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆమనగల్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 15 కౌన్సిల్ మెంబరల్లో బిఆర్ఎస్-8,బిజెపి-6,కాంగ్రెస్-1 సీట్లు సాధించాయన్నాం ు. అందులో భాగంగా బిఆర్ఎస్ బీఫామ్ నుండి గెలిచిన పత్య నాయక్‌ను ప్రలోభాలకు గురిచేసి ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచి కాంగ్రెస్ పార్టీలో చేర్పించుకున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆమనగల్ మున్సిపాలిటీలో ఒకే ఒక్క సీటు గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం నీచమైన రాజకీయాలకు పూనుకుందని బిఆర్ఎస్ పార్టీలో గెలిచిన పత్యా నాయక్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుని జాతీయ పార్టీ బిజెపితో కుమ్మక్కై ఆమనగల్ మున్సిపాలిటీ చైర్మన్‌గా పత్యా నాయక్ ఎన్నిక చేయడం పట్ల సోమవారం బిఆర్ఎస్ నాయకులు ఆమనగల్ పట్టణంలో ఆందోళన చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ ఆందోళన కారణంతో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్,రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు ఉప్పల వేంకటేశ్,బిఆర్ఎస్ మున్సిపాలిటీ కౌన్సిల్ సభ్యులు పాపిశెట్టి రాములు,తలకొండపల్లి మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్‌లతో పాటు మరికొందరు బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు నమోద చేయడం అప్రజాస్వామికమని అన్నారు. ఇతరులకు పుట్టిన బిడ్డను తమ బిడ్డ అంటూ ఎత్తుకోవడం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ చేష్టలు విడ్డూరంగా కనిపిస్తున్నాయన్నారు. తలకొండపల్లి బస్టాండు నుండి వివేకానంద స్వామి విగ్రహం వరకు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ డౌన్.. డౌన్. అంటూ ర్యాలీ నిర్వహించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌కు ప్రజలే బుద్ధి చేప్తారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి,ఖండే జగతయ్య,దేవుళ నాయక్,డాక్టర్ రవి,రొయ్యల యాదయ్య,స్వరూప,కటికెల పాండు యాదవ్,రమేష్ నాయక్,కొర్ర కృష్ణ నాయక్,విజేష్ నాయక్,రవి,పోతుగంటి కుమార్,విఠ్ఠల్,నరసింహ,దశరథం,ఎండి. ఇమ్రాన్,శ్రీను,తమ్మ రమేష్,బొజ్జ మల్లేష్,దర్వుల గోపాల్,పేరుమళ్ల జంగయ్య,శ్రీశైలం యాదవ్,శేఖర్ యాదవ్,దుగ్గపురం రవి,బబ్లు తదితరులు ఉన్నారు.



# "శభాష్ యాదన్న" -- సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు



**చేవెళ్ల ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యను "శభాష్ యాదన్న" అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చైర్‌పర్సన్లుగా ఎన్నిక కావడం పట్ల ఎమ్మెల్యే యాదయ్యను ప్రత్యేకంగా అభినందించినట్లు తెలిపారు. మూడు మున్సిపాలిటీలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందని సీఎం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు.

# ప్రభాతభేరి సామాజిక రుగ్మతలపై సమరభేరి

**- తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో**



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి )** తెలంగాణ ప్రభుత్వం సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభాతభేరి సామాజిక రుగ్మతలపై సమరభేరి సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి, కళాకారులు తమ ఆటపాటలతో డ్రామా రూపంలో గంజాయి వాడొద్దని,యువత డ్రగ్స్ కు బానిస కావద్దని, ప్రజలు అంగు ఆర్భాటాలకు పోయి లక్షల ఖర్చు పెట్టుకుని అప్పుల పాలు కావద్దని, యువత తల్లిదండ్రుల పట్ల ప్రేమ ఆప్యాయలతో మెలగాలని అనే సందేశాలను ఇస్తూ ఆలోచనత్మకంగా సందేశాలను ఇస్తూ సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్న మాట్లాడుతూ టూరిజం మరియు సాంస్కృతిక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు ఎంతో ఆలోచనతో సామాజిక రుగ్మతలను రూపుమాపాలనటువంటి సామాజిక బాధ్యతతో ఈ యొక్క ప్రభాతభేరి కార్యక్రమాన్ని చేపట్టారని జనవరి నెలలో మేడారంలో జరిగిన సమ్మక్క సారక్క జాతరలో సుమారు 150 మంది కళాకారులతో నాలుగు రోజులపాటు వివిధ రకాల సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించామని అదేవిధంగా ఏడుపాయల్లో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి తోడ్పడునందించిన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు ఏనుగు నరసింహారెడ్డి ఏడుపాయల ఎండోమెంట్ ఆఫీసర్ వీరేశం పాల్గొన్న కళాకారులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాకారులు చేసిన కార్యక్రమాలు భక్తుల్ని ఎంతగానో ఆలోచింపజేశాయి అలరించాయి

# చంద్రధనలో ఆలయాల నూతన కార్యవర్గం ఎన్నికలు

**- ఆలయ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన బండెల సుధాకర్ రెడ్డి**





**తలకొండపల్లి ఫిబ్రవరి17 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో వెలిసిన శ్రీ సీతారామాంజనేయ మరియు శివాలయాల అభివృద్ధి కోసం మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీ సీతారామాంజనేయం, శివాలయం ఆలయాల దేవస్థానం కమిటీ నూతన చైర్మన్‌గా బండెల సుధాకర్ రెడ్డిని సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలందరూ భక్తి భావంతో ఉంటేనే సన్మార్గం లభిస్తుందని ఆయన అన్నారు. చంద్రధన గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ, శివాలయాలను గ్రామ ఆలయ కమిటీ నూతన కార్యవర్గంతో కలిసి అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు. ప్రజలందరూ ఆలయాల అభివృద్ధి కోసం ప్రోత్సహించాలని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆలయాల వైస్ చైర్మన్‌గా తౌడోజు రమేష్, కోశాధికారిగా సంతోజు ఉదయ్, ముఖ్య సలహాదారుగా దోమ మురళీధర్ రెడ్డి, గంజి శ్రీనివాసులు, బొజ్జ రవీందర్ రెడ్డిలను ఎన్నుకున్నారు. అలాగే సోషల్ మీడియా ఇన్‌ఛార్జిగా పాలాది నవీన్, ఇటమోని అజయ్ సంతోజు వరుణ్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రవీందర్ రెడ్డి, మాజీ దేవాలయ చైర్మన్ వెంకట్ రెడ్డి, భక్తులు నరసింహ గౌడ్, శ్యాంసుందర్ రెడ్డి, శంకర్ రెడ్డి, అంజన్ రెడ్డి, జంగయ్య గౌడ్, దామోదర్ గాజుల సత్తయ్య, కటికెల మల్లేష్, మధు సుధన్ రెడ్డి, గణేష్, చెన్నయ్య, అయ్యప్ప భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ఆల్వాల్ లో కేసిఆర్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాల

**అల్వాల్ మీసేవ సెంటర్, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేశారు**



**అల్వాల్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** తుర్కపల్లి ఆర్‌యూబి వద్ద కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పుట్టినరోజు సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గం పరిధిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు మల్కాజ్‌గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత రాము యాదవ్, జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు, మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జెఎసి వెంకన్న, జి. కె. హనుమంత్ రావు, అమీనుద్దీన్, ప్రభాకర్ గౌడ్, హేమంత్ పటేల్, సంపత్ యాదవ్, శ్రీధర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, డోలి రమేష్, చిన్న యాదవ్, ఢిల్లీ పరమేష్, శరణగిరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలకు చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కృషి చేయాలి

**- టీయూడబ్ల్యూజే-ఐజేయు జిల్లా అధ్యక్షులు సలీం.**

**- జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను. జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ మధుసూదన్ రెడ్డి**



**షాబాద్: ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)** ప్రతినిత్యము ఒక జర్నలిస్టు ఏదో ఒక సమస్యతో ఆసుపత్రిలో చేరడం అనారోగ్యంతో వివిధ రకాల ఇబ్బందులతో సతమతమవ్వడం జరుగుతున్నదని దానికి కారణం అతనికి వృత్తిపరంగా ఉన్న ఇబ్బందులే కారణమని టియు డబ్ల్యూజే-ఐజేయు జిల్లా అధ్యక్షులు సలీం అన్నారు. షాబాద్ మండలానికి చెందిన ఆంధ్రప్రభ రిపోర్టర్గా విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందిన కడుమూరి రాములు సంతాప సభకు ఆయన హోప్ ఫౌండేషన్ అధ్యక్షులు కొండ విజయ్ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు . వత్తిడీల కారణంగా అనారోగ్యాలకు విలేకరులు గురవుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విలేకరులు నిరు పేదలని అందరి సమస్యలను సమాజానికి తెలియజేసే వారు సమస్యలకు గురైతే ఎవరు దిక్కు అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఆరోగ్య శ్రీ తప్ప ఎలాంటి పథకాలను విలేకరులకు ఇవ్వడం లేదని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి ఎన్నిసార్లు తమ సమస్యలను తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. ఇకనైనా విలేకరుల ఆరోగ్యం కొరకు ఆరోగ్య భద్రత పథకాన్ని అమలు చేయాలని బీమా ప్రభుత్వమే చెల్లించి పేద విలేకరులను ఆదుకోవాలని అన్నారు. అలాగే విలేకరుల పిల్లల ఉన్నత చదువులకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాములు కుటుంబానికి ఎల్లవేళలా సపోర్టుగా ఉంటామని తెలిపారు. షాబాద్ మండల జర్నలిస్టుల సంఘం తరపున రాములు కుటుంబానికి సహాయం చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన కొనియాడారు జిల్లా వ్యాప్తంగా ఏ విలేకరికి ఇబ్బంది వస్తే ఇలాంటి కార్యక్రమాలు చేసి వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని అన్నారు. ఆంధ్రప్రభ యాజమాన్యం రిపోర్టర్లు కలిసి రాములు కుటుంబానికి చేసిన ఆర్థిక సహాయాన్ని అలాగే షాబాద్ మండలం రిపోర్టర్ల సంఘం అందరి సహకారంతో రాములు కుటుంబానికి 8 లక్షల రూపాయల అందజేయడం సంతోషకరమైన విషయం అన్నారు.





**::విలేకరుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాను. జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ మధుసూదన్ రెడ్డి.**

గ్రామీణ ప్రాంతాల్లోని విలేకరులు పడుతున్న ఇబ్బందులను తాను స్వయంగా చూశానని ప్రస్తుతం చూస్తున్నానని జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ రెడ్డి తెలిపారు. రాములు సంతాప సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విలేకరుల సమస్యలను వారి ఆరోగ్య భద్రత విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. పేద విలేకరులు పడే కష్టాలు చాలా ఉన్నాయని తెలిపారు. పేద విలేకరులకు ఆరోగ్య భద్రత భీమా విషయమై ఆ శాఖ మంత్రికి వెంటనే తెలియజేస్తానని తెలిపారు. అవసరమైతే షాబాద్ మండలంలో ఆ శాఖ మంత్రితో ఒక కార్యక్రమం ఏర్పాటు చేసి హామీ ఇప్పిస్తానని విలేకరులకు హామీ ఇచ్చారు. అందరి కష్టాలను సమాజానికి తెలియజేస్తూ తమ కష్టాలను దిగమింగి బాధ కడుపులో ఉంచుకునే వ్యక్తి విలేకరి అని తెలిపారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామన భీమ్ భారత్ మాట్లాడుతూ విలేకరి అంటే కర్పూరం లాంటివాడని తెలిపారు తాను అందరికి వెలుగునిస్తూ తాను కాలిపోతూ ఉంటాడని తెలిపారు. రాములు మృదుస్వభావి అని రాములు చేసిన సేవలను గురించి ఆయన కొనియాడారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు యాదయ్య రామచంద్రయ్య వివిధ పార్టీల నాయకులు పీసరి సురేందర్ రెడ్డి కుమ్మరి చెన్నయ్య కావలి చంద్రశేఖర్ మధుర్ మల్లేష్ మద్దూరు పాండు మానయ్య శ్రీశైలం ఉపాధ్యాయ సంఘాల నాయకులు సీఐ కాంతారెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ జాతిపిత కేసీఆర్ రవికుమార్ యాదవ్

**పూరీ తీరాన కేసీఆర్ జన్మదిన వేడుకలు**
**ఒడిశా రాష్ట్రంలో జన్మదినం సందర్భంగా కేసీఆర్ సైకత శిల్పం**
**ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి ఉద్యమకారుడు చిర్రా రవీందర్ యాదవ్**
**తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని సందేశం**
**హీ డిమాండ్, వీ బిలీవుడ్, తెలంగాణ వాస్ బార్న్ ఏ ప్రామిస్ ఫుల్ ఫిల్డ్..**
**పూరీ తీరాన ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లికి చెందిన భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్**
**పర్యాటకులను ఆకట్టుకుంటున్న కేసీఆర్ సైకత శిల్పం**




**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ జాతిపిత కేసీఆర్ అంటూ, భారాస అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఒడిశా రాష్ట్రం పూరీ తీరాన సైకతం శిల్పంను ఏర్పాటు చేశారు. భారాస అధినేత కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శేరిలింగంపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించారు. ఈ సైకత శిల్పంలో హీ డిమాండ్, వీ బిలీవుడ్, తెలంగాణ వాస్ బార్న్ ఏ ప్రామిస్ ఫుల్ ఫిల్డ్... తెలంగాణ రాష్ట్ర ప్రధాత, బంగారు తెలంగాణ నిర్మాత, జన హృదయ నేత, కారణజన్ముడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి అంటూ రాశారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని సందేశం ఇచ్చేలా సైకత శిల్పంలో ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన స్ఫూర్తితో తెలంగాణ రక్షణ కొరకు మరో ఉద్యమం దిశగా అడుగులు వేస్తున్నట్లుగా రూపొందించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి యువ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. తెలంగాణను సాధించి, అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్ కే దక్కిందన్నారు. ముమ్మాటికి తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని, ఆయురారోగ్యాలతో కేసీఆర్ క్షేమంగా ఉండాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలను చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడించారు. పూరీ తీరాన పర్యాటకలను కేసీఆర్ సైకత శిల్పం ఆకట్టుకుంటుంది. టూరిస్ట్ లు సైకతం శిల్పం వద్ద ఫోటోలు దిగుతూ కేసీఆర్ కి జన్మదిన వేడుకలను తెలుపుతున్నారు.

# తెలంగాణ అభివృద్ధిలో కేసీఆర్ చిరస్మరణీయులు

**-శంషాబాద్ మాజీ ఎంపిపి జయమ్మ శ్రీనివాస్**
**శంషాబాద్ మండలం పెద్ద తుప్పర లోని సదన్ వృద్ధాశ్రమంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**
**వృద్ధులకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం**
**వృద్ధాశ్రమానికి 20,000 ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎంపిపి జయమ్మ శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ రావు,వార్డు సభ్యులు నరేష్**



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** తెలంగాణ అభివృద్ధిలో కేసీఆర్ చిరస్మరణీయులు అని శంషాబాద్ మండలం మాజీ ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకులు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ రావు ఆధ్వర్యంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామంలోని సదన్ వృద్ధాశ్రమంలో వృద్ధుల కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధాశ్రమానికి తన వంతు సహాయంగా ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్ 10 వేలు, మండల పార్టీ అధ్యక్షుడు 5,000 వార్డు సభ్యులు, నరేష్ 5,000 విరాళంగా ఆశ్రమానికి ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సేవలు ఎప్పటికీ మరువలేని అన్నారు తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే విధంగా నిరంతరం కృషి చేశారన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని సంకల్పంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేశారన్నారు. అలాంటి మహనీయుని జన్మదినం జరుపుకోవడం ఎంతో శుభ పరిణామం అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలన్నారు. తెలంగాణ అభివృద్ధిని ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్ రావు, మాజీ జెడ్పిటిసి భుర్కుంట సతీష్, గ్రామ సర్పంచ్ సుమలత రాజు యాదవ్, ఉపసర్పంచ్ దిద్యాల శేఖర్, వార్డ్ సభ్యులు రాజు, నరేష్, చెన్నకేశవ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# తండాయిలో గంజాయి చాక్లెట్స్ మిక్సింగ్

**-గంజాయి చాక్లెట్ కలిపిన తండాయి రూ.150**
**-మాములు తండాయి రూ.50**



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** నిన్న మొన్నటి వరకు గంజాయి చాక్లెట్స్‌ను అమ్మకాలు చూసాం. కాని.. గంజాయి చాక్లెట్స్‌ను పాలతో తయారయ్యే తండాయిలో కలిపి రూ. 50 అమ్మాల్సిన తండాయిని రూ. 150 అమ్మకాలు జరుపుతున్న వ్యక్తిని ఎస్టీఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజిరెడ్డి సిబ్బంది కలిసి పట్టుకున్న ఘటన ఉప్పుగూడ చార్మినార్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వెలుగులోకి వచ్చింది. ఉత్తర ప్రదేశ్ ఆగ్రాకు చెందిన బి. వికాష్ శర్మ అనే వ్యక్తి గత కొంత కాలంగా చూడి బజార్ నుంచి బేగం బజార్ మధ్యంలో తండాయి అనే పాలు అమ్మకాలు జరుపుతాడు. వేడి చేసి చల్లార్చిన పాలల్లో ఐస్, డ్రైఫూట్స్ తయారు చేసిన పాలను తండాయి పేరుతో రూ. 50 ఒక గ్లాస్ అమ్మకాలు జరుపుతుంటాడు. వేసవిలో చల్లదనంతో పాటు గంజాయి చాక్లెట్లను మిక్స్ చేసిన తండాయి పాలను రూ. 150 అమ్మకాలు జరుపు సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ విషయాన్ని గుర్తించిన ఎక్సైజ్ ఎస్టీఎఫ్



ఏ టీమ్ లీడర్ అంజిరెడ్డి సిబ్బంది కలిసి వికాస్ శర్మ ఇంటి నెంబరు 18-1-292/140/1 లో తనిఖీలు నిర్వహించారు. వికాస్ ఇంట్లో 1920 గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ చాక్లెట్లలో 9.60 కేజీల గంజాయిని మిక్సింగ్ అయినట్లు గుర్తించారు. ఒక్కొక్క గంజాయి చాక్లెట్‌లో 5 గ్రాముల గంజాయి మిక్సింగ్ చేసినట్లు నిందితుడు అంగీకరించారు. ఈ చాక్లెట్లను ఆగ్రా నుంచి తెప్పించారు. ఈ చాక్లెట్ల గిరాకి ఎక్కువగా హోలీ సందర్భంగా అధికంగా ఉంటుందని ఎక్కువ మొత్తంలో గంజాయి చాక్లెట్లను తెప్పించాడని నిందితుడి విచారణలో వెల్లడయ్యింది. నిందితుడిని, బైక్‌ను,గంజాయి చాక్లెట్లను చార్మినార్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు అంజిరెడ్డి తెలిపారు.



# కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ

**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 17. (ప్రజా జ్యోతి):** కే చంద్రశేఖర రావు 72వ జన్మదినాన్ని పురస్కరించుకుని జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యులు కె. పండు యాదవ్, జెఎంఆర్ యువసేన సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్స్, న్యూ బోయినపల్లి, కంటోన్మెంట్ వార్డు--1లో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్టింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి కేసీఆర్ దీర్ఘాయుష్షు, ఆరోగ్య సంపదలతో కొనసాగాలని ఆకాంక్షించారు. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర అపారమని, రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆంధ్రప్రభ రిపోర్టర్ రాములు సంతాప సభలో పాల్గొన్న కొండ విజయ్ కుమార్, జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు సలీం పాషా



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి17 (ప్రజాజ్యోతి):** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన షాబాద్ మండల ఆంధ్రప్రభ రిపోర్టర్ కడుమూరి రాములు కు సోమవారం రోజు షాబాద్ మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ లో సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా,జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్, బీ ఆర్ ఎస్ నాయకులు ఆంజనేయులు, హోప్ ఫౌండేషన్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ లు హాజరయ్యారు. టీయూడబ్ల్యూజే ఐజేయు షాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో రాములు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ఆంధ్రప్రభ యాజమాన్యం నాయకులు అందరు కలిసి రాములు కుటుంబానికి 8 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచారు. రాములు సతీమణి అలివేలు, కుమారులు వంశీ కృష్ణ,సాయికృష్ణ లకు నగదు అందించారు. ఈ సందర్భంగా షాబాద్ మండల జర్నలిస్టులకు జిల్లా అధ్యక్షులు సలీమ్ అభినందనలు తెలిపారు. పని వత్తిడి మూలంగా ఎవరు కూడా ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేయవద్దని, జిల్లా లోని జర్నలిస్ట్ లకు వైద్య శిబిరాలు నిర్వహించి పలు రకాల పరీక్షలు చేయిస్తున్నట్లు తెలిపారు. చేవెళ్ల లో కూడా త్వరలో వైద్య శిభిరాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే కార్పొరేట్ అస్పత్రుల్లో జర్నలిస్ట్ లకు ఉచిత వైద్యాన్ని అందించి ప్రాణాలు కాపాడాలన్నారు. మీడియా అకాడమీ ద్వారా కూడా రాములు కుటుంబానికి లక్షరూపాయల సహాయం అందించటానికి కృషి చేస్తామన్నారు.

## కాశీంబౌలిలో వ్యక్తి దారుణ హత్య అన్ని కోణాల్లో పోలీసుల దర్యాప్తు



మొయినాబాద్ : ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి) మొయినాబాద్ మండలం పరిధిలోని కాశీంబౌలి ప్రాంతంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన తీవ్ర కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం, సూర్యపేట జిల్లా తిరుమలగిరికి చెందిన బోనగిరి యకేశ్వర్ అలియాస్ ఈశ్వర్ (34) జీవనోపాధి కోసం మొయినాబాద్ పరిధిలోని సురంగల్‌కు వచ్చి అద్దె ఇంట్లో భార్య, ఇద్దరు పిల్లలతో నివసిస్తున్నాడు. ఇతను యెన్కెపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ ముదిగొండ సురేశ్ వద్ద జేబీఐటీ కళాశాలలో హౌస్ కీపింగ్ సూపర్వైజర్‌గా పనిచేస్తున్నట్లు తెలిసింది. శనివారం ఉదయం కాశీంబౌలిలోని రెయిన్‌బో క్రికెట్ గ్రౌండ్ సమీపంలోని పొలంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించడంతో రైతులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయంతో ఆధారాలు సేకరించారు. మృతదేహం ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో యజమాని ముదిగొండ సురేశ్ గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం తలపై బలమైన ఆయుధంతో దాడి చేసి హత్య చేసినట్లు అనుమానం వ్యక్తమవుతోంది. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నామని సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. నిందితులను త్వరలో పట్టుకునే దిశగా పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు.

## చంద్రశేఖర రావు జన్మదినం ఘనంగా నిర్వహించిన కొమిరిశెట్టి సాయిబాబా



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** సుదీర్ఘ రాజకీయ అనుభవ జ్ఞుడు, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నిలబెట్టిన దార్శనికుడు,బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజు సందర్భంగా శేరిలింగంపల్లి నియోజ కవర్గం కొండాపూర్ ఏరియా ఆసుపత్రి లో పేషెంట్ లకు పండ్లు పంపిణి చేసిన శేరిలి ంగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. కార్యక్రమం లో భాగంగా సాయిబాబా మాట్లాడుతూ... తెలంగాణ జాతిపిత,తెలంగాణ బాపు శ్రీ కే సి ఆర్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం కొండాపూర్ ఏరియా ఆసుపత్రి లో పండ్ల పంపిణి చేయడం జరిగింది. ఆ భగవంతుడు కేసిఆర్ ని చల్లగా చూడాలని కోరుకుంటున్న అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో రాగం జంగయ్య యాదవ్, దారుగుపల్లి నరేష్, రాజు ముదిరాజ్, అశోక్ యాదవ్,రాగం శంకర్ యాదవ్, రమేష్ గౌడ్,నారాయణ, శామ్లెట్ శ్రీనివాస్, భిక్షపతి, పరమేష్,అజయ్ గౌడ్,అలీం, ఖాదర్ ఖాన్,సుగుణ ,బాలమణి, సాయి,సుదర్శన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్న పద్మనాయక్, అందోజు సత్యం చారి




**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి)**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శిల్పి,ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక,తెలంగాణ కోసం అహర్నిశలు పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అని హస్తినాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ పద్మనాయక్, హస్తినాపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు అందోజు సత్యం చారి అన్నారు. మం గళవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని హస్తినాపురం డివిజన్లో సీఎం కేసీఆర్ చిత్రపటం ముందు పార్టీ నాయకులు శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రైతులకు, పేదలకు, గిరిజన లకు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప మహానేతగా ప్రజల గుండెల్లో చెదరని ముద్ర వేసుకున్నారన్నారు. పుట్టిన బిడ్డ నుండి వృద్ధాప్య దశ వరకు ప్రతి పేద బిడ్డను కడుపులో పెట్టుకొని కాపాడుకున్న కుటుంభ పెద్దన్న పాత్రను పోషించాడన్నారు. బీడు భూముల్లో సీరులు పండింపజేసేలా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించి కోటి ఎకరాలకు సాగునీరు అందించిన రైతుబిడ్డగా కీర్తించ బడ్డారన్నారు. అధికారం పోయినా,కొందరు దొంగలు గులాబీ జెండాతో గెలిచి వెన్నుపోటు పొడిచి మోసం చేసి వెళ్లినా,అధికార పార్టీ నాయకులు ఎన్ని రకాలుగా వేధింపులకు గురిచేస్తూ,వ్యక్తిగతంగా దూషించినా తెలంగాణే ఆశగా,శ్వాసగా బతుకుతున్న రాష్ట్ర ప్రజల గుండె ధైర్యం,ఆయన అని కొనియాడారు. కెసిఆర్ పై ఎవరెన్ని ఆరోపణలు చేసిన ఎన్ని నిందలు వేసిన నిప్పుకు చెదలు పట్టదన్నారు. నేలకు విసిరిన బంతి రెట్టింపు వేగంతో పైకి లేచినట్లుగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కేసిఆర్ ముఖ్యమంత్రి పీఠం అధిష్టించడం ఖాయమని, ఆయనకు ఆ భగవంతుడు దీర్ఘాయుష్షు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నాయక్, రఘు మారెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, పల్లం శ్రీనివాస్, రాఘవేందర్రావు, ఉద్యమకారులు రెడ్డి మాల కృష్ణ,గోపి,మధు, నరేష్ ఆదిలక్ష్మి,అనిత,కాంతమ్మ, నిర్మల, విష్ణు గౌడ్, శ్రీనివాస్, కపూర్ నాయక్, సయ్యద్ పాషా, పర్వతాలు, బిక్షపతి, లాలు నాయక్, నారాయణ చారి, సాయి యాదవ్, మహేందర్ యాదవ్, కిట్టు యాదవ్, శ్రీను, వెంకట్, సురేష్, శ్రీశైలం, మల్లేష్, రాజు, ఫాతివ ూ,డివిజన్ల సీనియర్ నాయకులు,ఉద్యమకారులు,పార్టీ అభిమానులు, మహిళలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి తన పధవి కాలం పూర్తి అయిన సందర్బంగా తన నివాసంలో వీజ కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు



**అల్వాల్ ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** ఈ సందర్బంగా శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు ఈ రోజు కేసీఆర్ పుటినరోజు సందర్బంగా అలాగే తన పధవి కాలం పూర్తి చేసుకొన్న సందర్బంగా +నవీజ కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని తెలియజేసారు. అలాగే 134 డివిజన్లో 10ఏళ్లు సుధీర్గమైన సేవలను అందించానని ఈ సమయంలో కాలనీలో, బస్తీలో, సీసీ రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగు నీటి సాధుపాయం కల్పించడం అలాగే అందరికి అందుబాటు లో ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించానని అని తేలిపారు. ఈ సందర్బంగా +నవీజ కార్మికులు ఉద్యోగం లో భాగంగా ప్రజలకు ఎన్నో సహాయ సహకారాలు అందించిన సందర్బంగా ఈ రోజు వారిని ఇంటికి పిలిచి అన్నదాన కార్యక్రమం జరిపించినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. అలాగే 10 సంవత్సరాలనుండి తమ యొక్క సమస్యలను పరిష్కరిస్తూ అండగా నిలిచిన కార్పొరేటర్ కు కార్మికులు అలాగే స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో జాన్ ఫ్రాన్సిస్, సయ్యద్ సాజీద్, భాస్కర్ మరియు పెద్ద సంఖ్య లో +నవీజ కార్మికులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్ ఫలితాలలో రెసోనెన్స్ ప్రభంజనం

### -జాతీయ స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు
### -63 మంది విద్యార్థులకు 99 పైగా పర్సంటైల్





**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్ 2026 (సెషన్-1) ఫలితాల్లో నగరంలోని రెసోనెన్స్ ప్రభంజనం సృష్టించింది. రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేసింది. ఈ ఫలితాలలో 63 మంది విద్యార్థులు 99 పైగా పర్సంటైల్ సాధించారు. మరో 505 మందికి పైగా విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో 99 పర్సంటైల్ మార్కులతో సత్తా చాటారు. ఐఐటీ-జేఈఈ శిక్షణలో రెసోనెన్స్ అగ్రగామి అని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి. ఈ సందర్భంగా మాదాపూర్లోని ఆశ్రయ్ కన్వెన్షన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలను,తల్లిదండ్రులను, అధ్యాపకులను ఘనంగా సత్కరించారు. రెసోనెన్స్ విద్యా సంస్థల (తెలంగాణ ఉ ఆంధ్రప్రదేశ్) డైరెక్టర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ జేఈఈ మెయిన్ 2026 సెషన్ 1లో రెసోనెన్స్ విద్యార్థులు మరోసారి అసాధారణ ప్రతిభ కనబరిచారన్నారు. క్రమశిక్షణతో కూడిన అభ్యసనం, పట్టుదలే ఈ విజయానికి నిదర్శనమన్నారు. రెసోనెన్స్ నిర్మాణాత్మక పాఠ్యప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, వ్యక్తిగత మార్గదర్శకత్వం ఎంత ప్రభావవంతంగా పని చేస్తాయో? ఈ ఫలితాలు తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఫలితాలు విద్యా నైపుణ్యాన్ని పెంపొందించడంలో, విద్యార్థుల కలలను సాధించే దిశగా నడిపించడంలో రెసోనెన్స్ నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాయని చెప్పారు. మా సమగ్ర విద్యా వ్యవస్థ, నిరంతర పని తీరు, పర్యవేక్షణ, కేంద్రీకృత ప్రిపరేషన్ వ్యూహాలు జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచేలా చేస్తున్నాయని వివరించారు. జేఈఈ మెయిన్ 2026 సెషన్ 1లో రెసోనెన్స్ టాప్ ఐదు విద్యార్థులు వీరే.. సమృద్ధి భట్టాచార్య 99.988, రేవంత్ వంగల 99.982, సాకేత్ రెడ్డి బొమ్మడి 99.932, బూనేటి ఆదిత్యారెడ్డి 99.918, శెట్టిపల్లి అన్విత రెడ్డి 99.915. ఈ సందర్భంగా రెసోనెన్స్ హైదరాబాద్ కేంద్రాల సీఓఓ మార్కండేయ మాట్లాడుతూ 2018 నుంచి జేఈఈ మెయిన్ పరీక్షల్లో మా విజయాల శాతం పెరుగుతూ వస్తోందని చెప్పారు. ఇది విద్యా ప్రమాణాల పట్ల మాకున్న అంకితభావాన్ని చాటి చెబుతుందన్నారు. ఈ రోజు 79.8 శాతం సక్సెస్ రేటుతో ఉన్నామన్నారు. ప్రముఖ విద్యా సంస్థలు సైతం 25 శాతం ఉత్తీర్ణత సాధించడానికి కష్టపడుతున్న తరుణంలో ఈ స్థాయి ఫలితాలు సాధించడం మా ప్రత్యేకతను చాటుతుందని పేర్కొన్నారు. మా ఉన్నత విద్యా ప్రమాణాలు, పాఠ్యప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపకుల కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. విద్యార్థులు విశ్వాసంతో, ఒత్తిడి లేకుండా చదువుకునే వాతావరణాన్ని కల్పిస్తున్నామన్నారు. మాపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రుల విశ్వాసం ప్రతి ఏడాది ఇటువంటి అద్భుతమైన ఫలితాలు సాధించేలా ప్రేరేపిస్తోందని తెలిపారు. మా ప్రయాణం కేవలం ర్యాంకుల కోసమే కాదని, విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడం, వారిలో ఆత్మవిశ్వాసం నింపడం, విజయవంతమైన భవిష్యత్తును అందించడం లక్ష్యమన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

### -బండ్లగూడ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ ట్రస్టులో అనాధ పిల్లలకి వృద్ధులకు పండ్లు పంపిణీ
### -కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ పాత్ర చారిత్రకమైనదని ఆయన నాయకత్వం వల్లే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి ముందుకు సాగిందని టిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, రాముడు యాదవ్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగారంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం సర్కిల్ పరిధిలోని బండ్లగూడ మెయిన్ రోడ్ చౌరస్తా ను. కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకొని ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక కేసీఆర్ అన్నారు. కెసిఆర్ దూరదృష్టి పట్టుదల ధైర్య నాయకత్వం వల్లే 10 సంవత్సరాల పాలనలో అద్భుతమైన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఎండిన నేలను సాగు భూమిగా మార్చారని రైతుకు గౌరవం ఇచ్చారని పేదవాడి ఇంట్లో వెలుగు నింపారని పరిశ్రమలకు మార్గం వేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారని కెసిఆర్ వల్లే ఇదంతా సాధ్యమైందని అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని పరిపాలనతో రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా దిశగా నెట్టి వేయబడుతుందని అన్నారు. మాటలు ఎక్కువ, పని తక్కువ, హామీలు గాలిలో అభివృద్ధి పనులు అమలు నేల మీద కనబడుటలేదని, అభివృద్ధి పనులు నిలిచిపోయాయని సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, క్రమశిక్షణ లేకుండా రాష్ట్రాన్ని మళ్లీ పాత రోజులు గుర్తు చేసే పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని, మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటేష్, గంగాని రవికుమార్, శాంతి కుమార్, నవీన్ ముదిరాజ్, శాంతి నాయక్, సుధాకర్ గౌడ్, శ్యాముల్, ఇస్మాయిల్, కీర్తి కాంత్, చందు, చంద్రశేఖ ర్,ఇంతి యాజ్, మహేష్ మహేందర్, రాజేష్ మల్లీశ్వరి, సుగుణ, మౌనిక, ఉదయ్ గౌడ్, కార్తీక్ నవీన్, డింపు, సన్ని, యాదగిరి,నాగరాజు, రాజ్ కుమార్, ఫక్రుద్దీన్,మురళి, చంద్రశేఖర్,సంతోష్ గౌడ్, అఫ్రోజ్, ఇస్మాయిల్, మాలిక్, హబీబ్ హయత్, జస్సీం జిలాని, ఇబ్రహీం, మహమ్మద్ హమీద్, మహమ్మద్ గులాం రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, పామేన భీమ్ భరత్

షాబాద్, ఫిబ్రవరి షాబాద్ మండలంలోని లింగారెడ్డిగూడెం గ్రామంలో జరుగుతున్న మహాశివరాత్రి పండుగలో భాగంగా మల్లన్న స్వామి జాతరలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి, చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ భీమ్ భారత్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలందరూ దైవ చింతన అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం జరిగిన బండ లాగుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, సర్పంచులు సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కుమ్మరి చెన్నయ్య, యాదయ్య, అశోక్, సందీప్, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జహంగీర్, విష్ణువర్ధన్ రెడ్డి ,నర్సింలు గౌడ్, కిషోర్, రఫీక్, లింగం, మల్లారెడ్డి, వెంకట్ రెడ్డి, తదితరులు మరియు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొనడం జరిగింది.



# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కారణజన్ముడు

**- తలకొండపల్లిలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు.**

**- దేశంలోనే తెలంగాణకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిన మహానీయుడు కేసీఆర్**

**- తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్**



**తలకొండపల్లి ఫిబ్రవరి17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కారణజన్ముడని తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్,మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్‌లు అన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు తలకొండపల్లి బస్టాండు ఆవరణంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,పార్టీ శ్రేణులు,కార్యకర్తలు యువజన నాయకుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంతోపాటు,అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్రాన్ని నడిపి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా తీర్చిదిద్దిన మహనీయుడు కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చడంతో పాటు దశాబ్ద కాలం పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో తీర్చిదిద్ది,దేశంలోనే ప్రత్యేక గుర్తింపు వచ్చే విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన మహనీయుడని,గొప్ప పరిపాలకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. రాష్ట్ర సంక్షేమం కోసం రైతుబంధు,రైతు బీమా,కళ్యాణలక్ష్మి,హరితహారం,కేసిఆర్ కిట్లు,ఆసరా పింఛన్లు,మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజలకు అండగా ఉన్నారని అన్నారు. అధికారం కోల్పోయి రెండేళ్లు గడిచిన నేటికీ కేసీఆర్ ని తలచుకుంటున్నారన్నారు. కేసీఆర్ పాలించిన పాలన తీరును నేటికీ ప్రజలు మర్చిపోలేకపోతున్నారని చెప్పారు. దేవుడి ఆశీర్వాదం,ప్రజల ఆశీర్వాదంతో ఆయన నిండు నూరేళ్లు బ్రతికి తెలంగాణ ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్,మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్,వార్డు సభ్యులు పోతుగంటి కుమార్,వెంకటేష్ యాదవ్,నాయకులు కండె జగతయ్య గుప్త,పేరమళ్ల యాదయ్య,పోతుగంటి జంగయ్య,నాయకులు మల్లేష్,కటికెల పాండు యాదవ్ ,రవికుమార్,బాలరాజ్,వెంకటాచారి, బబ్లు,బాలకృష్ణ,అమిర్,వాజిద్,సల్మాన్,లింగం పార్టీ శ్రేణులు,నాయకులు,యువకులు తదితరులు పాల్గొన్నారు..

# వార్డు సభ్యులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- మొదటిరోజు వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు**

**చేవెళ్ల ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీల్లో వార్డు సభ్యులు బాధ్యతగా విధులు చేపట్టి గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మోడల్ స్కూల్ లో ఎంపీడీవో హిమబిందు అధ్యక్షతన మొదటి రోజు ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ పాల్గొని మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల్లో జరిగే అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉప సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. గ్రామ పంచాయతీలలో అభివృద్ధికి పట్టుకొమ్మలైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు బాగా పనిచేస్తే గ్రామాలు అభివృద్ధిలో ముందుకు



దూసుకెళ్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్ బండారి శైలజ ఆగి రెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, నాయక్, మంగలి కళ్యాణి యాదగిరి, ముడిమ్యాల సర్పంచ్ గౌడిచర్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మోహన్ రెడ్డి, ఎంపీ ఓ విటలేశ్వర్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా నల్లపోచమ్మ ఆలయాల్లో అన్నదానం

**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 17. (ప్రజా జ్యోతి):** అమావాస్య పురస్కరించుకుని న్యూ బోయినపల్లి బాపూజీనగర్ శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయం మరియు జయనగర్ చౌరస్తా నల్లపోచమ్మ ఆలయాల వద్ద ఆలయ కమిటీల ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై ఆలయాల్లో కొలువై ఉన్న అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు స్వయంగా ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ అమావాస్య రోజున అన్నదానం చేయడం వల్ల సకల శుభాలు కలుగుతాయని, అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని పేర్కొన్నారు. సమాజంలో సేవా కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. బాపూజీనగర్ నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు అజిత్ కళ్యాణ్, పుట్టి నర్సింహా, శ్రీకాంత్, రామరావు, విశ్వనాథ్ పాల్గొన్నారు. జయనగర్ చౌరస్తా నల్లపోచమ్మ ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్



గౌడ్, సత్యనారాయణ, నాగేష్, శశిధర్ గౌడ్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# లారీ బైకు డీ

**-సిపిఆర్ చేసి ప్రాణం పోసిన ఓ వ్యక్తి**

**-108 లో ఆసుపత్రికి తరలింపు**

**తాండూర్ ఫిబ్రవరి 17** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గౌతాపూర్ రోడ్డు మార్గంలో ఎదురుగా వస్తున్న ఓ లారీ, బైక్ కొట్టిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో బైక్ పై వెళుతున్న జిన్ గూర్తి గ్రామానికి చెందిన వెంకట్ అనే వ్యక్తి అపస్మారక స్థితిలో పడిపోయాడు. ఇది గమనించిన (సద్దాం )గౌస్ అనే వ్యక్తి ఏమాత్రం భయపడకుండా ఆ వ్యక్తికి సిపిఆర్ చేసి ప్రాణం పోశాడు. శ్వాస పీల్చుకోవడం గమనించిన అక్కడీ వ్యక్తులు 108కు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అనంతరం పరిశీలించిన వైద్య అధికారులు తీవ్ర గాయాలకు గురైన వ్యక్తి కి ఎలాంటి ప్రమాదం లేదని చెప్పారు. సిపిఆర్ చేసిన వ్యక్తి సద్దాంకు అక్కడి ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు. ఓ ప్రాణాన్ని రక్షించడానికి ఇంత సాహసం చేయాల్సి వచ్చిందని స్థానిక ప్రజలు చర్చించుకుంటునా రు. ప్రమాదంలో కొద్దిపాటి నిర్లక్ష్యం చేసిన ప్రాణాలు కోల్పోయేవని స్థానిక వైద్యులు సైతం గుర్తు చేశారు. దీంతో ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# నేడు తలకొండపల్లిలో ఎమ్మెల్యే పర్యటన



**తలకొండపల్లి ఫిబ్రవరి17 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నేడు పర్యటన చేయనున్నారు. పర్యటనలో భాగంగా తలకొండపల్లి మండలంలో ఓవర్ లోడ్ విద్యుత్,లో వోల్టేజ్ విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రైతులు,ఆయా గ్రామాల ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే పర్యటన చేయనున్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ సమస్యలతో అనేక ఇబ్బందులు పడ్డా ప్రజల ఆకాంక్ష మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో దానికి చరమగీతం పాడి వెల్జల్ గ్రామపంచాయతీలలో 11 కే.వి ఫీడారును ఎమ్మెల్యే చేతుల మీదుగా నేడు ప్రారంభోత్సవం చేయనున్నారు.....

# ఆమనగల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌కు సత్కారం



**తలకొండపల్లి ఫిబ్రవరి17 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన ఎన్నికలలో భాగంగా సోమవారం మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా తల్లోజు గీత ఆచారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమన గల్ పురపాలక సంఘం వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారిని మంగళవారం బిజేవైయం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా పూలమాలలు వేసి సత్కరించారు. ఆమనగల్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు




**బంట్వారం,ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి):** బంట్వారం మండల పరిధిలోని సల్బత్తపూర్ గ్రామంలో మంగళవారం నాడు మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు బేగరి అనంతయ్య మాట్లాడుతూ,,, మాజీ సీఎం చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా అనేకమంది పేదలకు సంక్షేమ పథకాలు అందించి పేదల పెన్నిధిగా నిలిచారని అన్నారు, తెలంగాణ రాష్ట్ర సాధకుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే నేటికీ ప్రజలలో గుర్తుకొస్తున్నాయని తెలిపారు. రాబోయే రోజులలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువ నాయకుడు సిహెచ్ నరసిం హులు, రాజేందర్ రెడ్డి, అరవింద్, రామచందర్, చంద్రయ్య, బుగ్గయ్య, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, సంతోష్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## - రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):** ప్రత్యేక సమగ్ర సవరణ దృష్ట్యా మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు– కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ., ఏ.ఈ.ఆర్.ఓ లతో ప్రత్యేక సమగ్ర సవరణకు ముందుగా చేపట్టిన మ్యాపింగ్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులకు సహాయ సహకారాలు అందిస్తూ మ్యాపింగ్ ప్రక్రియ పూర్త య్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి తిరిగి మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఇందుకు గాను గ్రామ పాలన అధికారులు, ఇతర అధికారులను బూత్ స్థాయి అధికారులకు మ్యాపింగ్ లో సహాయకులుగా నియమించి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడి వారి పార్టీ నుంచి బూత్ స్థాయి ఏజెంట్లను నియమించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని, బూత్ స్థాయి అధికారుల పర్యవేక్షకులు, ఏ ఈ ఆర్ ఓ లు వారికి మ్యాపింగ్ చేయ డంలో సహాయ సహకారాలు అందించి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా ప్రక్రియ చేయాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలకు తెలిసేలా ప్రచారం నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి – కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులతో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వరి, ఆర్ డి ఓ వాసుచంద్ర ,ఎన్నికల సూపరింటెండెంట్ నేమత్ అలి, ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు వికారాబాద్ కోర్టు సంచలన తీర్పు

## - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా




**వికారాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):** వికారాబాద్‌లో సంచలనం సృష్టించిన మహిళా హత్య, అత్యాచారం కేసులో నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ వికారాబాద్ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా వెల్లడించారు. నేరస్థులకు కఠిన శిక్షలు పడేలా చేయడంలో పోలీస్ శాఖ ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి. 2024లో వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పులుమద్ది గ్రామ శివారులో గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. తిమ్మాపురం మాధవరెడ్డి ఫిర్యాదు మేరకు అప్పటి టౌన్ ఎస్ఐ అనిత క్రైమ్ నం. 30/2024గా నమోదు చేసి, ఐపీసీ సెక్షన్లు 302, 376, 379, 404, 201 కింద కేసు నమోదు చేశారు.దర్యాప్తులో మృతురాలు చేవెళ్ల గ్రామానికి చెందిన ఎర్రోల్ల అనుసుజగా గుర్తించారు. టెక్నికల్, శాస్త్రీయ ఆధారాల ఆధారంగా మద్గుల్ చిట్టంపల్లి గ్రామానికి చెందిన తలారి బాబు (అలియాస్ అవుసుపల్లి బాబు, 32)ను అరెస్ట్ చేసి, పక్కా సాక్ష్యాలతో కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. న్యాయమూర్తి సిహెచ్. చంద్ర కిషోర్ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి నిందితుడిపై నేరం రుజువైనట్లు తేల్చి సెక్షన్ 302 ఐపిసి (హత్య) కింద జీవిత ఖైదు తో పాటు రూ. 5,000 జరిమానా, సెక్షన్ 201ఐపిసి (ఆధారాల చెరిపివేత) కింద 7 ఏళ్ల జైలు శిక్ష, రూ. 2,000 జరిమానా సెక్షన్ 404 ఐపిసి (సొత్తు అపహరణ) కింద 3 ఏళ్ల జైలు శిక్ష, రూ. 2,000 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. పోలీసుల కృషి ప్రశంసనీయం: ఈ కేసులో శిక్ష సాధనలో కీలక పాత్ర పోషించిన దర్యాప్తు అధికారులు ఏ. అంజనేయులు, టి. శ్రీను, ఏ. నాగరాజు, బి. భీమ్ కుమార్ (అప్పటి ఇన్‌స్పెక్టర్లు), ప్రస్తుత ఎస్.హెచ్.ఓ కె. రఘు కుమార్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి మెరాజ్ ఫిర్దౌస్, కోర్టు డ్యూటీ ఆఫీసర్లు ఎల్. నరేందర్ (ఎఎస్ఐ), జి. మాణిక్ ప్రభు, లైజన్ ఆఫీసర్ ఎస్. నిరంజన్ గౌడ్‌ల సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం సమన్వయంతో చేసిన కృషి ఫలితంగా నిందితుడికి కఠిన శిక్ష పడటం జరిగిందని ఎస్పీ తెలిపారు. మహిళలపై నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని ఆమె హెచ్చరించారు.

# గ్రామ అభివృద్ధికి సర్పంచ్ లే కీలకం

## -అంకిత భావంతో కృషి చేయాలి

## -జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**తాండూరు ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :-** గ్రామాల అభివృద్ధి కోసం అంకిత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాండూరు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు హాల్ నందు ఏర్పాటు చేసిన సర్పంచుల శిక్షణా కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ లు పల్లెల సర్వతోముఖాభివృద్ధి కోసం అంకిత భావంతో కృషి చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రతి సర్పంచ్ కూడ తన శక్తి సామర్థ్యాలను చాటాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు.అలాగే సర్పంచుల అధికారాలు, విధులు, బాధ్యతల గురించి అవగాహన కల్పించారు. ప్రభుత్వం ద్వారా నిర్వహించే శిక్షణా తరగతులను అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో సమర్థవంతమైన పాలనను అందిస్తూ రిజర్వేషన్లకు సార్థకత చేకూర్చాలని హితవు పలికారు. గ్రామ పాలనలో కుటుంబ సభ్యుల జోక్యానికి అవకాశం ఇవ్వకుండా గ్రామ ప్రథమ పౌరులుగా గౌరవాన్ని పెంపొందించు కోవాలని సూచించారు.ఇది భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులకు ఆస్కారం కల్పిస్తుందని చెప్పారు. సర్పంచులు ఆయా గ్రామాలలో నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అందరి సమన్వయంతో గ్రామాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజల అవసరాలను ఇప్పటి కప్పుడు గుర్తిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన గురుతర బాధ్యత సర్పంచులపై ఉందని సూచించారు. ప్రతి రోజు తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఆయా గ్రామాల పరిధిలో కొనసాగుతున్న సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, కస్తుర్బా గాంధి విద్యాలయాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు వంటి వాటిని సందర్శిస్తూ, ఏ మైనా లోటుపాట్లు ఉంటే సంబందించిన అధికారుల దృష్టికి తీసుకెల్లి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల ప్రగతి కోసం సర్పంచ్ లకు జిల్లా యంత్రాంగం తరపున పూర్తి స్థాయిలో తోడ్పాటును అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాలలో బాల్య వివాహాలు వంటి దురాచారాల నిర్మూలనకు కృషి చేయాలన్నారు.ప్రజలతో మమేకమై పారదర్శకంగా పాలన సాగించాలన్నారు. గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై పూర్తి అవగాహన ఏర్పర్చుకుంటే సమస్యలను పరిష్కరించేందుకు వీలుంటుందని సూచించారు. ప్రభుత్వ పరంగా వాసులు చేసే పన్నులు, ఇతర స్థానిక వనరుల ద్వారా సమకూరే ఆదాయ వనరులపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. పంచాయతీ కి ఆదాయం సమకూరితే ఎన్నో ప్రయోజనాలు పొందడం అలాగే అభివృద్ధి పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను మరింతగా మెరుగుపర్చుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత కూడ ఉందన్నారు. వినూత్న ఆలోచనలతో పల్లెల ప్రగతికి పాటుపడుతూ మంచి గుర్తింపు పొందాలని సూచించారు. శిక్షణా తరగతులలో చెప్పే ప్రతి అంశాన్ని చక్కగా ఆకళింపు(అర్థం) చేసుకుని, గ్రామాలలో సమర్థవంతమైన పాలనను అందిస్తూ ప్రతి ఒక్కరూ ఉత్తమ సర్పంచులుగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ఇట్టిశిక్షణా కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ , ఆయా గ్రామాల సర్పంచులు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన తాండూరు ఎమ్మెల్యే

## -ఎమ్మెల్యేను అభినందించిన సీఎం



**తాండూరు ఫిబ్రవరి 17ప్రజా జ్యోతి :-** మున్సిపల్ ఎన్నికలలో బిజీబిజీగా గడిపిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మంగళవారం రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన మున్సిపల్ ఎన్నికలలో అత్యధిక స్థానాలు సొంతం చేసుకుని తాండూర్ మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్, స్థానాలను కాంగ్రెస్ సొంతం చేసుకోవడం సంతోషకరంగా ఉందని ముఖ్యమంత్రితో చెప్పినట్లు సమాచారం. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ని అభినందించి శుభాకాంక్షలు చెప్పినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ద్వారా వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బాగా శ్రమించి కాంగ్రెస్ పార్టీకి చెందిన 19 మంది కౌన్సిలర్లను గెలిపించడంతోనే మున్సిపల్ చైర్ పర్సన్ గా పట్లోళ్ళ నీరజ బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ గా అబ్దుల్ రజాక్ ను ఎంపిక చేసినట్లు సీఎం దృష్టికి తీసుకు వెళ్లినట్లు సమాచారం. పురపాలక విజయంపై సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారని చెప్పారు. కౌన్సిలర్ల గెలుపుకు కృషి చేసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని ముఖ్యమంత్రి అభినందించారని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరు పట్టణ అభివృద్ధి కోసం కావాల్సిన నిధులను కేటాయించాలని కోరారని తెలిపారు. ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా తెలిపారు.

# మోత్కూర్ గ్రామానికి సింగిల్ ఫేజ్ కరెంట్ కోసం 21 లక్షల ప్రొసిడింగ్ ను సర్పంచ్ ఆనంద్ కు ఎమ్మెల్యే టిఆర్ఆర్ అందజేత

**దోమ ఫిబ్రవరి 17 ( ప్రజా జ్యోతి ) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామానికి సింగిల్ ఫేజ్ కరెంట్ ఏర్పాటుకు పరిగి శాసన సభ్యులు డా టి.రామ్మోహన్ రెడ్డి 21 లక్షల రూపాయల ప్రొసీడింగ్ ను తన నివాసం పరిగిలో గ్రామ సర్పంచ్ ఆనంద్ కుమార్ కు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆనంద్ మాట్లాడుతూ...ఎమ్మెల్యే టిఆర్ఆర్ సహకారంతోనే గతంలో మా గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగింది.అయితే వ్యవసాయ పొలాలకు గ్రామానికి ఒకే విద్యుత్ లైన్ ఉండటం వలన వర్షాకాలంలో కరెంట్ తీగలపై చెట్ల కొమ్మలు విరిగి పడటం వలన తరుచుగా కరెంట్ పోయి గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్య పరిష్కారం కోసం గ్రామానికి సెపరేట్ గా సింగిల్ ఫేజ్ కరెంట్ ఏర్పాటు చెయ్యాలని గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే టిఆర్ఆర్ దృష్టికి తీసుకెళ్ళడం తో మీ గ్రామాభివృద్ధికి ఎప్పుడూ నా సహకారం ఉంటుందని ఈరోజు మా గ్రామానికి సింగిల్ ఫేజ్ కరెంట్ లైన్ ఏర్పాటు చేయుటకు 21 లక్షల రూపాయల ప్రొసీడింగ్ అందజేసిన ఎమ్మెల్యే టిఆర్ఆర్ కు గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని తెలిపారు.ఈ సెపరేట్ లైన్ ఏర్పాటు చెయ్యడం ద్వారా గ్రామంలో 24 గంటలు కరెంట్ ఉండబోతుందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్ మరియు జిల్లా ఉద్యోగ



సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మరియు మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మురళీధర్ రెడ్డి, విద్యాసాగర్, గ్రామ వార్డు సభ్యుడు సంపల్లి గాయిత్రి చెన్నయ్య పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సియం కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- పేదల పెన్నిధి కేసీఆర్**

**మార్పల్లి బారస పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి**

**మాజీ జడ్పీటీసీ మధుకర్**



**మర్పల్లి :ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని బారస పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రికెసిఆర్ జన్మదిన వేడుకలు మండల బారస పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ మధుకర్ ఆధ్వంర్యంలో మండల నాయకులతో కలిసి కట్ చేసి మాజీ ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్బంగా పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా అనేక మంది పేదలకు సంక్షేమ పథకాలు అందించి పేదల పెన్నిధిగా నిలిచారని చెప్పారు. ఎంతో కష్టకాలంలో ఉన్న రైతుల పాలిట ఆపద్బాంధవుడు అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాల పాటు అభివృద్ధి పథకం లో ముందుకు సాగించాడని వివరించారు. అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. అనంతరం జన్మ దినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మధుకర్, వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి కోట మర్పల్లి మాజీ సర్పంచ్ రచయ్య మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి ,యాదయ్య, మరియు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగారం గ్రామ సర్పంచ్ ఉపాధి హామీ పనులకు శ్రీకారం.

**ధారూర్ ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి)**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను నాగారంలో గ్రామ సర్పంచ్ నీరటి లక్ష్మీ శ్రీనివాస్ ప్రారంభించారు.గ్రామ అభివృద్ధి గ్రామీణ కార్మికులకు.నిరంతరం ఉపాధి కల్పించాలనె లక్ష్యంతో ఈ పనులను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ.... గ్రామంలోని నిరుద్యోగ కార్మికులకు స్థానికంగా ఉపాధి కల్పించడం ద్వారా వారి ఆర్థిక స్థితి మెరుగు పడటమే కాకుండా గ్రామాల్లో మౌలిక వసతులు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్.అఫ్రోజ్.ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్.గ్రామ పెద్దలు.ఉపాధి హామీ సిబ్బంది.కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# జీవన్గి కుస్తీ-పోటీలో ఫైనల్లో పైల్వాన్

**- మొదటి బహుమతి గెలుపొందిన**

**-కర్ణాటక వాసి సేదం మహేష్**

**-రెండో బహుమతి మహారాష్ట్ర రామలింగ్**

**-బహుమతులు అందజేసిన ఆలయ కమిటీ పూజారులు**



**బషీరాబాద్ ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలంలో కర్ణాటక సరిహద్దులో ఉన్న జీవన్గి గ్రామంలో వెలిసిన అతి పూర్వకమైన శ్రీ మహాదేవ లింగేశ్వర జాతర ఉత్సవాల సందర్భంగా 40 సంవత్సరాల నుండి ఒక ఆనవాయితీగా వస్తున్న అవే ఈ కుస్తీ పోటీలు మంగళవారం కాగ్న నది ఒడ్డున వెలసిన శ్రీ మహాదేవ లింగేశ్వర దేవాలయం దగ్గర ఇసుక దిమ్మెలలో కుస్తీ పోటీలు ప్రారంభమైంది ఇక్కడ చిన్నపిల్లల నుండి సుమారుగా పది సంవత్సరాల వారు పూజ టెంకాయ నుంచి ప్రారంభమై, ఇక నగదు రూపంలో నుండి కుస్తీల నగదు రూపాయలు పెరుక్కుంటూ పోతుంది, ఫైనల్ కి వచ్చేవరకు 4000 రూపాయల వరకు దేవస్థానం కమిటీ వారు అందజేయడం జరిగింది పక్క రాష్ట్రం నుండి కర్ణాటక, మహారాష్ట్ర గుల్బర్గా, బీదర్, వంటి జిల్లాల నుండి సుమారుగా 150 మంది యువకులు కుస్తీ పోటీలో పాల్గొనడానికి వచ్చారు, వికారాబాద్ జిల్లా నుండి, మరియు తాండూర్ నియోజకవర్గంలో వివిధ గ్రామాల నుంచి కరణ్ కోట్, బషీరాబాద్, దామర్ చెడ్, గంగ్వార్, క్యాద్గిర, మైల్వార్, బషీరాబాద్, చంద్రవంచ, మంతటి, రెడ్డి ఘనపూర్, కొర్విచెడ్, మంతటి, రెడ్డి ఘనపూర్, దామర్చేడ్, అల్లాపూర్ ఇందర్ చెడ్, పలు గ్రామాల నుంచి భారీగా యువకులు 200 పైగా కుస్తీ పోటీలో పాల్గొనడం జరిగింది, ఆలయ కమిటీ వారు తాండూర్ డి.ఎస్.పి, సీఐ, ఎస్సైలు, కుస్తీ పోటీలను చూడడం జరిగింది ఇట్టి కుస్తీపోటులో గెలుపొందిన మొదటి బహుమతి సెదం మహేష్ కు 5తులాల వెండి కడియాన్ని, రెండవ బహుమతి మహారాష్ట్ర రామలింగ్ రెండున్నర తులాల వెండి కడియాన్ని ఆలయ కమిటీ పూజారులు గెలుపొందిన విజేతలకు శాల్వా పూలమాలతో సన్మానించి వెండి కడియాలను అందజేయడం జరిగిందజీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర మహాశివరాత్రి నాలుగు రోజుల ఉత్సవాలకు సహకరించిన పూజారులకు, అగ్నిగుండంకు సహకరించిన పెద్దలకు, పల్లకి సేవ కార్యక్రమానికి సహకరించిన పెద్దలకు యువకులకు, రథోత్సవం డెకరేషన్ కి సహకరించిన యువకులకు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియాకు,బషీరాబాద్ మండల్ ఎస్సై నుమున్ అలీ పోలీస్ సిబ్బంది, ఎలక్ట్రికల్ సిబ్బందికి, గుడికి లైటింగ్స్ మైక్ సెట్ సహకరించిన వారికి, ఇట్టి జాతర ఉత్సవాలకు సహకరించిన గ్రామ పెద్దలు, యువకులకు,కుస్తీ పోటీలకు సహాయ సహకారాలు అందించిన వారికి ,వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు భోజనాలు వడ్డించిన వారికి, మరియు శివరాత్రి జాతర ఉత్సవాల విరాళాలు దాతలుగా ఇచ్చిన వారికి,మహాశివరాత్రి జాతర ఉత్సవాలు విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# కోటపల్లి మండల లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**కోటపల్లి ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి):** కోట్ పల్లి మండలం లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు గణంగా జరుపుకున్నారు, కోట్ పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వయించడం జరిగింది. ఈ సంధర్భంగా పలువురు మాట్లాడుతూ అనాటి తెలంగాణను పోరాట ప్రతిమతో చేజిక్కించుకుని దుఃఖ సంద్రంలో ఉన్న తెలంగాణ ప్రజలకు ఊరట కలిగించి ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు కేసీఆర్ రెండు దఫాలుగా సీఎం గా చేసి పేద ప్రజల కష్టాలను తొలగించిన గొప్ప వ్యక్తి నేటి ప్రజాపాలనలో ప్రజలందరూ ఎన్నో కష్టాలు అనుభవిస్తున్నారని రానున్న ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ పాలనే ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమం లో మాజీ పిఎసిఎస్ చెర్మన్ రాంచేంద్రారెడ్డి మాజీ ఏఎంసీ చెర్మన్ మహేందర్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు సర్పంచులు హుసేన్ రవి సాదత్ పటేల్ ఉప సర్పంచు మైబూబ్ యేసు బీసీ అధ్యక్షులు గొడ్డలి మల్లయ్య మజీ సర్పంచ్ కృష్ణ వెంకటేష్ పెంటరెడ్డి ఎస్టీ అధ్యక్షులు బాబు నాయక్ సీనియర్ నాయకలు. అమర్నాథ్ పంతులు అరుణ్ సంతు కోట్ పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ గ్రామ ల అధ్యక్షులు ప్రభాకర్ ఆనందం మైనోదోన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాలాల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**యాలాల్ (ఫిబ్రవరి 17 ) ప్రజా జ్యోతి**

తెలంగాణ ప్రదాత బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్ నాయకులతో కలసి కేక్ కట్టు చేశారు.అనంతరం నాయకులు ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సిద్రాల శ్రీనివాస్...మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రాంతాన్ని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఉద్యమాన్ని చేపట్టారని గుర్తు చేశారు.పదవులను తృణప్రాయంగా త్యజించి,ఆమరణ నిరాహార దీక్ష చేసి,చావు నోటి వరకు వెళ్లి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు.2014 లో అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలిపిన ఘనత కేసీఆర్కే దక్కుతుందని కొనియాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. కేసీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్, రాఘవాపూర్ వెంకటయ్య,ఆకుల బస్వరాజ్,నాగారం పాండు గౌడ్, శ్రీనివాస్ గౌడ్,



పేర్కంపల్లి సర్పంచ్ నర్సిములు పేర్కంపల్లి తండా సర్పంచ్ శాంతిబాబు,గొల్ల శ్రీనివాస్,మలిగేరి నర్సిములు, బాలు,మాల అశోక్,లక్ష్మణ్, యాదప్ప, భాస్కరాచారీ, గౌస్, లాలు ముదిరాజ్, శరణు,కమ్మరి శేఖర్, అక్రమ్, కృష్ణ,హాజీపూర్ రవి, కిష్టప్ప,సంపత్,సతీష్,గ్రామస్తులు అభిమానులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.